తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
3 మే 2024
పేజీలు : 08
Follow :







# బిజెపిని ఓడించండి

- లోక్ సభలో వామపక్షాల బలం పెంచండి
- దేశాన్ని తిరోగమనంలోకి తీసుకెళ్తున్న బిజెపి
- అవినీతికి చట్టబద్ధత కల్పించిన బిజెపి
- సిపిఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం
- 18వ లోక్ సభ ఎన్నికల ప్రణాళిక విడుదల చేసినా సిపిఎం నేతలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిది, మే03 (జనంసాక్షి) :** బిజెపిని ఓడించండి, లోక్ సభలో సిపిఐ(ఎం) వామపక్షాల బలం పెంచండి, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకిక ప్రభుత్వ ఏర్పాటుకు తోడ్పడాలని సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ మాల్కాజిగిరి జిల్లా కమలనగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ.. రాజ్యాంగ సంస్థలను బిజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది అన్నారు.రాజకీయ లబ్ది కోసం ప్రతిపక్షాలపై దాడులు చేస్తుంది అన్నారు. ఈడి, సిబిఐ, ఐటీ డిపర్ట్మెంట్స్ తో లొంగని వారిపై కేసులు పెడుతుంది అన్నారు. కేరళ ముఖ్యమంత్రి కూతురి మీద, ఐటీ దాడులు, రేవంత్ రెడ్డి వీడియో మార్ఫింగ్ పై కేసులు పెడుతుంది అన్నారు. జిఎస్టీ నిధులను రాష్ట్రాలకు ఇవ్వడం లేదు అన్నారు. అకారణంగా ఫోఫెసర్ సాయి బాబాను 5 వేల రోజులు జైల్లో ఉంచారు అన్నారు. పౌర హక్కులు, ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేస్తున్న బిజెపిని ఓడించాలి అన్నారు. ఎన్నికల బాండ్ల రూపంలో అవినీతిని చట్టబద్ధం చేసింది అన్నారు. ఎన్నికల బాండ్ల రూపంలో వచ్చిన దాంట్లో సగం బీజేపీకే చేరింది అన్నారు. దీనిపై తాము గట్టిగా కోట్లాది కోర్టు లో కేసు వేసింది అన్నారు. ఎన్నికల బాండ్లకు దూరంగా ఉన్న పార్టీ సిపిఎం అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాని, అంబానీ ఆస్తులు పెరిగాయి అన్నారు. 17 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలు మాఫీ చేసిన బిజెపి సర్కార్, రైతుల రుణమాఫీ చేయలేదు అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసింది అన్నారు. రిటైర్మెంట్ లు అవుతున్న, రిక్రూట్ మెంట్లు జరగడం లేదు అన్నారు. తమను బలపరిస్తే, ప్రజానుకుల చట్టాలను తీసుకొస్తామన్నారు, కార్మికులకు

➤ మిగతా 2లో..

## సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందుండం అభినందనీయం

- నాయకునిగా కాకుండా సేవకునిగా పనిచేస్తా
- ఆర్యవైశ్యులకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి
- నూతన అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు మే 3(జనంసాక్షి) :** సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందుండం అబినందనీయమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణం ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో ఆర్యవైశ్య నూతన అధ్యక్ష కార్యదర్శుల 2024 -26 సంవత్సరానికి గాను పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి హాజరై నూతన అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల అధికారి కోస్గి తిప్పయ్య చేతుల మీదుగా నూతన. అధ్యక్షులు ఆలంపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఆకారపు శివకుమార్, కార్యదర్శి కోడూరు వినోద్కుమార్ (ముద్దాయిపేట్),సహకార్యదర్శి కుంచం సంపత్ కుమార్ (అశోక్), కోశాధికారిరొంపల్లి సంతోష్ కుమార్,కార్యవర్గ సభ్యులు కల్వ వీరేశం, కల్వ శ్రీనివాస్ (ఇందిరానగర్) సింగంశెట్టి దత్తాత్రి, ఆకుల శ్రీకాంత్,పోల వీరణ్ణ, కొత్త నగేష్,సల్లా సతీష్ , కల్వ శేషాద్రి,

➤ మిగతా 2లో..



## వేసవిలో దప్పిక తీర్చడం అభినందనీయం

**మొయినాబాద్,మే 03(జనం సాక్షి):** ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో విపరీతమైన ఎండలు తీవ్రతమైతున్న నేపథ్యంలో ప్రజలు అల్లాడుతున్న సమయంలో వారి దప్పికను తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని మొయినాబాద్ సిఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలోని విజయరాజ్ ఠాగూర్ గార్డెన్ మేనేజర్ దేవులపల్లి రాకేష్ గౌడ్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బుధవారం మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. చిలుకూరు బాలాజీ కి వచ్చే భక్తులతో పాటు తీవ్రమైన ఎండలతో సతమతమవుతున్న ప్రజల దప్పికను తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.. యువత సామాజిక సేవ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నప్పుడే భవిష్యత్తులో మంచి ప్రయోజకులవుతారని మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్ గౌడు తో పాటు విజయరాజ్ ఠాగూర్ గార్డెన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమ నేత నర్రే శ్రీనివాస్ కురుమ

**ఎల్బీనగర్, మే 3 (జనం సాక్షి)**
ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని తెలంగాణ ఉద్యమ నేత. కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవస్థానం మాజీ ధర్మకర్త నర్రే శ్రీనివాస్ కురుమ పిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కి గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నరే శ్రీనివాస్ కురుమ కు పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని తెలంగాణ ఉద్యమ నేత. కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవస్థానం మాజీ ధర్మకర్త టిఎంటి ఎస్ ఎస్ డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు. టిఆర్ఎస్ బి ఆర్ టి యు రాష్ట నాయకులు, బీసీఎస్, జేఏసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు. నర్రే శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో పార్టీ నేతలు. ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కడి ప్రభాకర్ రెడ్డి, మాల్ రెడ్డి రామ్ రెడ్డి ,.లింగోజీగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పలి రాజశేఖర్ రెడ్డి ముద్దగోని రామోహన్ గౌడ,వజీర్ ప్రకాష్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు.ప్రవీణ్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, కంది కంటి శ్రీధర్ గౌడ్. జూపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌దే సంక్షేమ పాలన

**మొయినాబాద్ మే 3 (జనంసాక్షి) :** కాంగ్రెస్ తోనే సంక్షేమ పాలన పార్టీలో బలపెడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్ నాడు ఆయన నివాసంలో వివిధ నాయకులు పెద్ద మంగళారం గ్రామానికి చెందిన సర్పంచ్ చేగుర్రామకృష్ణ గౌడ్ అండాపూర్ గ్రామానికి పాల్గొన్నారు

## చీర్యాల శ్రీ లక్ష్మీ నృసింహస్వామి షోడశ 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు

- ఘనంగా ప్రారంభించిన ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ
- స్వామి వారిని పల్లకిలో ఊరేగింపు
- కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు

# సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందుండం అభినందనీయం





కళ్యాణం చంద్రశేఖర్ , తర్లపల్లి ఉదయ్ కుమార్,కోడూరు సురేష్, కల్వ ఉదయ్ కుమార్ , వీరమళ్ళ వేణుగోపాల్, కల్వ అనిల్ కుమార్ (జనగామ) అయినాపురం అనిల్ గుప్త, తాళ్ళపల్లి రాఘవేందర్, గుబ్బ సతీష్, కౌకోటి ఆదిత్యకుమార్ , సలహాదారులు కట్కం వీరేందర్, కోట మురళీకృష్ణ కుంచం మురళీధర్, భీంశెట్టి అనిల్ కుమార్ , తాటికొండ పరిమళ్ గుప్త , కల్వ ఉమాశంకర్, సభ్యుల ను ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్య వైశ్యులు సేవ చేయడంలో ముందుంటారని కొనియాడారు. సమాజ సేవతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.

**సేవాకార్యక్రమాలు మరేన్నో చేపట్టాలన్నారు.**

సేవాకార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. బిద ఆర్యవైశ్యులకు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఆర్యవైశ్య ల అరాధ్యదైవం కన్యకాపరమేశ్వరి ఆలయ అబివృద్ధి కోసం స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నాయకునిగా కాకుండా సేవకునిగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, జిల్లా ఆర్యవైశ్య సంఘం, అధ్యక్షులు కట్కం శివకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్ , యాలాల మండల ఎంపిపి తాళ్ళపల్లి బాలేశ్వరుప్త, కౌన్సిల్ మంకాల రాఘవేందర్,కౌన్సిల్ సాహు శ్రీలత లక్ష్మీకాంత్ ,మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి వెంకటయ్య,ముద్దాయిపేట్ ఎంపిటిసి దేవగారి రాములు కుంచం మురళీధర్ అధ్యక్షులు, (శ్రీ నగరేశ్వర దేవాలయ పాలక మండలి) తర్లపల్లి భానుకుమార్ (అధ్యక్షులు, పోట్లీ మహారాజ్ దేవాలయ పాలక మండలి పాల్గొన్నారు.

# గ్యారెంటీల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**గ్రామాల్లో సాగునీరు, తాగునీరుకి కటకటాలు : జడ్పిటిసి నిరటి తన్విరాజ్.**



**శంషాబాద్, మే 3 (జనంసాక్షి ) :** శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలో జెడ్పిటిసి నిరటి తన్విరాజ్, చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి మద్దతు తెలుపుతూ బిఆర్ఎస్ నాయకులతో కలిసి శంషాబాద్ మండల పరిధిలోని మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాచారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జడ్పిటిసి మాట్లాడుతూ ఆరోగ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. గ్రామాల్లో సాగునీరు తాగునీరు కరువయ్యాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పట్టు సాధించలేకపోయారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి నాలుగు నెలలు గడుస్తున్న గ్యారంటీలకు దిక్కు లేదని దుయ్యబట్టారు. 500 లకే సిలిండర్ అంటూ మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక కాలయాపన చేస్తుందన్నారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులో ఉన్న శ్రద్ధ గ్యారెంటీ లపై లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను సక్రమంగా ప్రజలకు అందే విధంగా కృషి చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప చేతల్లో ఏమి కనిపించడం లేదన్నారు. ప్రజల సమస్యలను తీర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేయాలన్నారు. ఆరోగ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేసే విధంగా కృషి చేయాలన్నారు. భవిష్యత్తులో ప్రజా ఉద్యమాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి ఆరోగ్యారెంటీలను అమలు చేపిస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిరటి రాజు, శ్రీకాంత్ గౌడ్, మోహన్ రావు, నజీర్ ఖాన్, హరీష్ ఖాన్, నరసింహ, తిరుపతయ్య, రాజ్ కుమార్, కిషోర్ యాదవ్ ,బిక్షపతి, అశోక్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చీర్యాల శ్రీ లక్ష్మీ నృసింహస్వామి షోడశ 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు








- **ఘనంగా ప్రారంభించిన ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ**
- **స్వామి వారిని పల్లకిలో ఊరేగింపు**
- **కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు**

**కీసర, మే 03 (జనంసాక్షి)**

భక్తుల కొంగు బంగారం, శాంత స్వరూప సంకల్ప సిద్ధి చీర్యాల శ్రీ లక్ష్మీ నృసింహస్వామి షోడశ 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ గౌడ్ దంపతుల చేతుల మీదుగా స్వామి వారిని పల్లకిలో వారి స్వగృహం నుంచి ఊరేగింపు ప్రారంభమై, చీర్యాల గ్రామంలో వీధి వీధి తిరుగుతూ మహిళల కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలయానికి చేరుకున్నారు. శుక్రవారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాలో భక్తుల కోసం శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారి షోడశ 16వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ కేర్ హాస్పిటల్ వారిచే, భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ప్రారంభించారు.



అనంతరం నాలుగు రోజుల పాటు జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కీసర ఎంపీపీ మల్లారపు ఇందిర లక్ష్మి నారాయణ, చీర్యాల గ్రామ మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరిగౌడ్, హరిగౌడ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# రంజిత్ రెడ్డిని భారీ మెజారితో ఆశీర్వదించండి

**మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్.**



తాండూరు మే 3( జనం సాక్షి) చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీ తో ఆశీర్వదించాలని మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణం 23వ వార్డు వాల్మీకి నగర్ లో ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్ మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మహిళలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు మాధవి, యువ నాయకులు భరత్ కుమార్ రెడ్డి, సిద్దు ,మంజుల పాల్గొన్నారు.

# నార్సింగిలో జోరుగా కాంగ్రెస్ బైక్ ర్యాలీ

రాజేంద్రనగర్, (జనం సాక్షి) చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కి మద్దతుగా శుక్రవారం కోకాపేట్ 5వ వార్డు నుండి నాయకులు కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో ఉత్సాహంగా యువకులు కార్యకర్తలు పాల్గొని జై కాంగ్రెస్, జై తెలంగాణ, జై సోనియా గాంధీ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం గడపగడపకు కాంగ్రెస్ కరపత్రాలు పంపిణీ చేస్తూ చేతి గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు విజయబాబు, అమరేందర్ రెడ్డి, నాయకులు గణేష్, మైలారం శ్రీనివాస్ , కిరణ్, మాజీ ఎంపిటిసి రాము, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ నిందితున్ని అరెస్టు చేసిన పోలీసులు

## మూడు తులాల పుస్తెలతాడు స్వాధీనం



**శంషాబాద్, మే 4 (జనంసాక్షి ) :** గత నెలలో ఎయిర్పోర్ట్ కాలనీలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును చేదించిన ఎయిర్పోర్ట్ పోలీసులు. ఫరూక్ నగర్ మండలం వెల్జర్ల గ్రామానికి చెందిన చంద్రకాంత్ అనే యువకుడిని అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్ కు తరలించారు. గత నెలలో ఎయిర్పోర్ట్ కాలనీలో ఓ దుకాణం వద్దకు వెళ్లి మంచినీళ్ల బాటిల్ కావాలంటూ షాపు లో ఉన్న మహిళ మెడల నుండి బంగారు పుస్తెలతాడును లాక్కెళ్ళిన నిందితుడు చంద్రకాంత్ ని ఎయిర్పోర్ట్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. సదరు యువకుడు అమెజాన్లో డెలివరీ బాయ్గా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బిజెపిని ఓడించండి

రూ.26వేలు వేతనం కల్పిస్తామని, 4 లేబర్ కోర్డులను రద్దు చేస్తామని, విద్య, వైద్యాన్ని ఉచితం చేస్తాం అన్నారు. దేశ జిడిపిలో విద్యకు 6 శాతం, వైద్యానికి 5 శాతం కేటాయింపులు చేస్తామని, ధరల నియంత్రణకు ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేస్తామని, అర్హులకు పని చేసే హక్కు కల్పిస్తామని, ఉద్యోగం కల్పించకపోతే నిరుద్యోగ భృతి కల్పిస్తాం అని, వృద్ధాప్య పెన్షన్ రూ.6 వేలకు పెంచుతాం అని, ప్రజలపై అధిక పన్నులు వేయకుండా, కార్పొరేట్లపై పన్నులు వసూలు చేస్తాం అన్నారు. 90 శాతం మీడియా ఆదాని, అంబానీ చేతుల్లో ఉంది అన్నారు. మేడ్చల్ పారిశ్రామిక జిల్లా అని, ఇక్కడ కార్మికుల హక్కులు కాలరాస్తున్నారు అన్నారు. మన జిల్లాలో బలంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారు అన్నారు. భువనగిరి లో తమను గెలిపించాలని కోరారు. మా పోరాటాల వల్లనే ఉపాది హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టం వచ్చింది అన్నారు.

**బిజెపిని ఓడించి, సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి కోమటి రవి**

బిజెపిని ఓడించి సునీత మహేందర్ రెడ్డి గెలిపించాలని కోరారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్ట కట్టాలన్న, సెక్యూలరిజం రక్షించబడాలి అన్నా, స్వతంత్ర సంస్థలు, స్వతంత్రంగా పని చేయాలన్న బిజెపి తక్షణమే ఓడిపోవలనే ఉద్దేశంతో కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి కోమటి రవి తెలిపారు.

ఇండియా కూటమి ఏర్పాటులో మాది కీలక పాత్ర అన్నారు. గడిచిన పది ఏండ్లలో బిజెపి పాలనలో పేదలు మరింత పేదలుగా.. ధనవంతులు మరింత దనికులుగా మారారి అన్నారు. ధనికులు, పేదల మధ్య అనంతరం తగ్గించడమే మా లక్ష్యం అన్నారు. ఈ నెల 5 నుంచి జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు చేపట్టనున్నట్టు తెలిపారు. పబ్లిక్ మీటింగ్స్ నిర్వహిస్తాం అని, డోర్ టూ డోర్ క్యాంపెన్ నిర్వహిస్తామని, 7న చర్లపల్లి ఇండస్ట్రియల్ లో ఉన్న కార్మికులతో సభ నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి హాజరు కానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర అశోక్, జె.చంద్రశేఖర్, చింతల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, ఐ.రాజశేఖర్, ఎన్.సబితా, జి.శ్రీనివాసులు, ఏం.శంకర్, ఎన్.శ్రీనివాస్, ఏం.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమ కోసం కృషి చేసే నాయకుడు ఈటెలను గెలిపెంచాలి:కొప్పుల




**మన్సూరాబాద్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కరపత్రాలను పంచుతూ మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ గారికి మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని కాలనీ వాసులను కోరారు. స్వచ్ఛందంగా కాలనీ సంక్షేమ సంఘాలు ఈటెల రాజేందర్ గారికి మద్దతుగా ఓట్లు వేస్తామని తీర్మానం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రశాంత్ నగర్.సెంట్రల్ బ్యాంక్ కాలనీ. సూర్యోదయ కాలనీ.

ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన వ్యక్తి, విలువలతో కూడిన రాజకీయ ప్రస్థానం, పలుసార్లు మంత్రిగా, పాలనలో అనుభవం, మల్కాజ్గిరి అభివృద్ధి కోసమైన, సమస్యల పరిష్కారానికైన నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారితో మాట్లాడగలిగే నాయకుడు బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ గారని ఆయనను తప్పకుండా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రామ్మోహన్ పరమేష్, యుగంధర్, మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, నరసింహారావు, రఘు యాదవ్ మోహన్ రెడ్డి, నవీన్, స్వప్న మరియు బిజెపి నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, కళ్లెం రవీందర్ రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, పాతూరి శ్రీధర్ గౌడ్, మునగాల హరీష్ రెడ్డి, కదారి యాదగిరి, రాము, గోపి, విద్యాసాగర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలతో ప్రజలకు మోసం

- కాంగ్రెస్ కు ఓటు వేసి కష్టాలు పాలు
- రైతులకు రుణమాఫీ చేయకపోతే స్థానిక ఎమ్మెల్యే రాజీనామా చేస్తారా..?
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు మే 3(జనంసాక్షి)**

కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో ప్రజలను ఉద్దేశించి పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మోసగాళ్ళకు మోసగాడు రేవంత్ రెడ్డి అన్నారు. అబద్దాలు చెప్పి ప్రజలను నమ్మించారని విమర్శించారు.మహిళకు రూ.2,500, యువతులకు స్కూటీలు ఇస్తా అని ఆశ చూపి మోసం చేశారు.ఆగస్టు 15న రుణమాఫీ కాకపోతే స్థానిక ఎమ్మెల్యే రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు.ఈ ఎన్నికల్లో రైతులు మరోసారి తప్పు చేయద్దని సూచించారు. కొండాకు ఓటువేసి వృథా చేసుకోవద్దన్నారు. బీఆర్ఎస్ హయాంలో సబ్బండ వర్గాల సంక్షేమం.ప్రజల మనిషి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కోరారు.లోక్ సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్,మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి పర్యటన విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



**ఇబ్రహీంపట్నం, మార్చి 3 (జనం సాక్షి )**

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నేడు సాయంత్రం 7:00 గంటల నుండి 10:00 గంటల వరకు యాచారం మండలం లోని యాచారం చౌరస్తా లో ర్యాలీ మరియు కార్నర్ మీటింగ్ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ తెలిపారు .ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథులుగా ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు రంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి ఏమ్మెల్యే కోమటి రెడ్డి రాజ గోపాల్ రెడ్డి హాజరవుతున్నారని యాచారం మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, మున్సిపల్, గ్రామ, మున్సిపల్ వార్డు, బూత్ కమిటీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## ఈటల రాజేందర్ గెలిపించాలని కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ప్రచారం



**ఎల్ బి నగర్ మే 3(జనం సాక్షి) :**

మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందరన్ను భారీ మెజార్టీతో గెలుపించాలని గడ్డిఅన్నారం డివిజన్లోని శ్రీ కృష్ణ నగర్, శ్రీ కోదండరాం నగర్, శ్రీనగర్ కాలనీ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంను గడ్డిఅన్నారం కార్పొరేటర్ శ్రీ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశంలో మోడీ పాలనకు ప్రజలు తీరిగి స్వాగా తీసుకున్నారని, మోడీతోనే దేశం ముందుకు సాగుతుందన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ప్రధాని మోడీ మాత్రమే అని మోడీ పాలనకు మూడో సారి ముచ్చటగా మోడీనిగెలిపించాలి అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో ఈటల రాజేందరన్ను భారీ మెజార్టీతో గెలుపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు మురళి, నగేష్ నాయక్, వెంకటేష్ చారీ, శ్రవణ్ గౌడ్, వెంకట్ రెడ్డి, అనిల్, మణిదీప్ నాయుడు, వంశీ కృష్ణ, రత్నం, నర్సింగ్ ముదిరాజ్, హరీష్, శ్రీనివాస్, ఈశ్వర్ రెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## రాబోయే ఎన్నికల్లో ఈటెల వైపే ప్రజలు

### ఈటల రాజేందర్ కోడలు క్షమిత

**శామీర్ పేట్ (జనం సాక్షి ):**

ప్రజల కష్టాలు తీర్చి వారిని అభివృ ద్ధిలోకి తీసుకొచ్చేది బీజేపీ ఒక్కటేనని మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కోడలు క్షమితఅన్నారు. శుక్రవారం క్షమిత లాల్ గడి మలక్ పేట్, అలియాబాద్ లో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు. అలియాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు . ఈ సందర్భంగా క్షమిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిండ్ల శ్రీనివాస్, బొట్టు యాదగిరి, రాజి రెడ్డి, బోస్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డమీద ఎగిరేది బిఆర్ఎస్ జెండానే

**దోమ వైస్ ఎంపిపి గుర్నిట్కల్ మల్లేశం**



**దోమ మే 3(జనం సాక్షి) :**

దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో జరగబోయే ఎంపీ ఎలక్షన్ సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దోమ మండల వైస్ ఎంపీపీ గుర్నిట్కల్ మల్లేశం చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎం పి పి గుర్నిట్కల్ మల్లేశం మాట్లాడుతూ ప్రజలకు గత ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ చేసిన సేవలను, అందించిన పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సారి చేవెళ్ల గడ్డమీద కచ్చితంగా బి ఆర్ ఎస్ జెండా ఎగురుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కరణం శ్రీకాంత్ రావు బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సంపల్లి మల్లేష్, సలీం, చాకలి నందయ్యా, మడుగు పాండు, వెంకట్ రాములు, కారుకొండ, శేఖర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ రామచంద్ర రెడ్డి



**మహేశ్వరం, మే3 (జనం సాక్షి) :**

పార్లమెంట్ ఇంచార్జి వేం నరేందర్ రెడ్డి సమక్షంలో ఈరోజు మన మహేశ్వరం ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీలో కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామ సర్పంచ్ రామ్ చంద్రా రెడ్డి చేరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కెఎల్ఆర్ ,చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గారు, పరిగి ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డిగారు ,డీసీసీ ప్రెసిడెంట్ చల్లా నర్సింహా రెడ్డి ,కందుకూరు జడ్పీటీసీ బుక్క జంగారెడ్డి పాల్గొన్నారు

## కేంద్రంలో మూడవసారి మోడీ ప్రధాని కావాలి



**బషీరాబాద్,మే 03 (జనం సాక్షి) :**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బషీరాబాద్ మండల పరిధిలో నవాంద్గి,బాద్ల పూర్ తండా గ్రామంలో బిజెపి పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని గడప గడపకు ప్రచారం చేస్తూ మళ్లీ ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాన మంత్రి కావాలి,కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రాఘవేందర్,బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాజ్ కుమార్ కుల్కర్ణి,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్,జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు పటేల్ ప్రశాంత్ గౌరి,మండల ప్రధాన కార్యదర్శి జగన్ ముదిరాజ్,బిజెపి పార్టీ దళిత సీనియర్ నాయకులు తుల్జప్ప,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించండి



**బషీరాబాద్,మే 03 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం మండల పరిధిలోని కోర్విచెడ్ గ్రామంలో ఎంపీటీసీ కోరం అధ్యక్షులు వద్దే శ్రీనివాస్ ప్రతి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని గెలిపించాలని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ గురించి గ్రామ ప్రజలకు తెలియజేస్తూ,కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, గ్రామంలో మహిళలకు, గ్రామస్తులు,యువకులకు ప్రచారం చేశారు.

## కుత్బుల్లాపూర్లో కేటీఆర్ రోడ్షోను విజయవంతం చేయండి



**కుత్బుల్లాపూర్ మే 3 ( జనం సాక్షి ) :**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు మల్కాజ్గిరి బి ఆర్ ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించనున్న రోడ్ షో ను విజయవంతం చేయాలను కోరుతూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద నియోజకవర్గంలోని ఆయా డివిజన్ల లో పర్యటించి కార్పొరేటర్లు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా బి ఆర్ ఎస్ ప్రతి నాయకుడు కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. నేడు కుత్బుల్లాపూర్ లో కేటీఆర్ రోడ్ షో రూమ్ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్లో కార్పొరేటర్లు ,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం తథ్యం

**శామీర్ పేట్ (జనంసాక్షి ):** మల్కాజ్గిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో ఒక మంచి అవగాహన వచ్చిందని తప్ప కుండా మల్కాజ్ గిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అత్యదిక మెజారిటీ తో గెలవటం ఖాయమని సీనియర్ ఉద్యమ కారులు, సేవాదళ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అఫ్జల్ ఖాన్ అన్నారు. శుక్రవారం శామీర్ పేట్ లో నాయకులు మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మండల అధ్యక్షులు వైయస్ శంకర్ గౌడ్,ఎంపిటిసి డపు సాయి బాబా, మాజీ ఎంపిటిసి ఎమ్ మహేందర్ యాదవ్, జ్యోతి,వంగ నర్సింహా రెడ్డి లతో ఇంటింటి ప్రచారం లో అఫ్జల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎమ్ ఆంజనేయులు, మేడి రవి, బాల్ రాం,మధు,వలపు ఎల్లం,బుచ్చి బాబు,కుమ్మరి




వెంకటేష్,సోనీ, నిరుడు మహేందర్,యాదగిరి,సోగాడ బాల్ రాజ్, దర్శన్ ,జూపల్లి వెంకటేష్ , షాఘంటి శ్రీనివాస్, మేడి భాస్కర్, గణేష్ , తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుని ఆక్రమించి బాత్రూం నిర్మాణం..

**కాప్రా, మే 3 (జనంసాక్షి)**



కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ లో ఈ విధంగా రోడ్ ని ఆక్రమించి బాత్ రూమ్ ని మరియు బెస్మెట్ ను నిర్మస్తున్నారు. అసలే కుషాయిగూడ రోడ్లు చాలా చిన్నవి ఈ విధంగా రోడ్ ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వలన ఒక టూ వీలర్ వెళ్తే ఇంకో టూ వీలర్ వెళ్లడానికి వీలులేకుండా ప్రయాణికులకు, పాదచారులకు, చాలా ఇబ్బంది కరంగా మారింది. కుషాయిగూడ చిన్న తరహా పారిశ్రామిక వాడకు వెళ్లే ప్రధాన రహదారి ప్రతినిత్యం పాదచారులు కార్మికులు ఈ రోడ్డు గుండా వెలుతూ వస్తూ ఉంటారు, ఇప్పటికైనా కాప్రా మున్సిపల్ టౌన్ ప్లానింగ్, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ అక్రమ నిర్మాణాన్ని చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుషాయిగూడ గ్రామస్తులు కోరుతున్నారు.

## పురోహితులకు అన్న వితరణ కార్యక్రమం



తాండూరు మే 3(జనంసాక్షి) శ్రీ బావి భద్రేశ్వర జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం పురోహితులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ బావికి బద్వేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ నిర్వహించారు. చివరి రోజు సందర్భంగా పురోహితులకు వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పురోహితులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఆలయానికి వచ్చిన భక్తుల కూడా అన్నదాన కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా వీరశైవ సమాజం అధ్యక్షులు ఆర్ బసవరాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే శ్రీ భవ్య భద్రేశ్వర జాతర ఉత్సవాల్లో పురోహితులకు సమాజం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పురోహితులకు భక్తులు పాద సేవ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం అధ్యక్ష కార్యదర్శులు, ఆలయ ఈవో శేఖర్ గౌడ్, ఆలయ అర్చకులు,సమాజం సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి : డిఆర్డిఓ శ్రీనివాస్



కొడంగల్ మే 03(జనం సాక్షి):గ్రామలో చేపడుతున్న ఉపాధి హా మీ పనులను కులీలు సద్వినియో గం చేసుకోవాలని డిఆర్డిఓ శ్రీనివాస్ ఎంపీడీవో ఉషశ్రీ,ఎపివో రాములు అన్నారు.కోడంగల్ మండలం అప్పయ్య పల్లి గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం కూలీలతో కలిసి పరిశీలించారు. అనంతరం డిఆర్డిఓ కూలీలతో మాట్లాడుతూ పని ప్రదేశంలో కూలీలకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు.కూలీలకు 300 రూపాయలు వేతనం వచ్చే విధంగా చూడాలని వేసవికాలంలో ఎండలు విపరీతంగా ఉంటున్నందున ఉదయం వచ్చి 12 గంటల లోపు ఇంటికి వెళ్లి పోవాలసిందిగా కూలీలను కోరారు.

పని ప్రదేశాల్లో తాగునీరు తప్పకుండా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ను నీటిలో కలుపుకొని తాగాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలలు సక్రమంగా పనిచేస్తే సరైన వేతనం వస్తుందని సూచించారు. కార్యక్రమములో డిఆర్డిఓ శ్రీనివాస్, ఎంపీడీవో ఉషశ్రీ,ఎపివో రాములు, టెక్నికల్ అసిస్టెంట్ మహేశ్వరి,పిల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య,గ్రామములో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**కొడంగల్ మే03(జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం అంగడి రాయిచూర్ గ్రామములో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడు తూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు చేరాలంటే కాంగ్రెస్ పార్టీకి సాధ్యమన్నారు. ఆగష్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాపి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని తెలిపారు. కార్యక్రమములో కుమ్మ రి నాగ్గప్ప, డి.బుగ్గప్ప, బి.శ్రీనివాస్, శివాజీ, చిన్నయ్య, బి. అనిల్, పకిరప్ప, కే.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ప్రచారానికి విశేష స్పందన



**ఇబ్రహీంపట్నం మార్చి 3 (జనం సాక్షి)** యాచారం మండలం నజ్దిక్ సింగారం గ్రామ బూత్ అధ్యక్షులు బోల్లు జగదీష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ భువనగిరి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఉపాధి హామీ పనులు చేస్తున్నా కూలీల నుండి విశేష స్పందన లభించింది.ప్రచారానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యాచారం ఎంపీపీ సుకన్య భాషా , బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి హాజరై కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకే ఓటు బూర నర్సయ్య గౌడ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నందు , జంగయ్య , శ్రీను , సంతోష్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కూలీలకు అంబలి పంపిణీ



**ఇబ్రహీంపట్నం మార్చి 03( జనం సాక్షి) :** యాచారం మండలం నంది వనపర్తి గ్రామంలో ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు బిజెపి గ్రామశాఖ ఆధ్వర్యంలో ఉచిత అంబలిని పంపిణీ చేశారు. మాజీ వార్డు సభ్యులు కొండా పురం నాగరాజు, గడ్డం దయాకర్, వంగూరు సాయి, జాపాల నరసింహ, జపాల శ్రీనివాస్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికులతో వెట్టి చాకిరి చేపిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి




**కుత్బుల్లాపూర్ మే 3( జనం సాక్షి) :** నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ కార్మికుల తో వెట్టి చాకిరి చేపిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ రంగం ఏఐటియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం షాపూర్ నగర్ లోని ఎ ఐ టి యు సి కార్యాలయంలో మేడ్చల్ జిల్లా మున్సిపల్ రంగం అధ్యక్షుడు చర్లపల్లి రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజుల రామారావు సర్కిల్ పరిధిలోని అధికారులు మహిళలకు రాత్రి వేళలో డ్యూటీలను వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులపై అధికారుల వేధింపులు అధికమయ్యాయి అన్నారు. నైట్ డ్యూటీ చేసిన కార్మికులకు అదనంగా ఇలాంటి వేదాలు చెల్లించినప్పటికీ వారిపై ఒత్తిడి తేవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కార్మికుల మీద పనిభారం మోపుతున్నారు అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను గాజులరామారం, కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులు తుంగలో తొక్కుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య కుమారునికి వివాహ వివాహ శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్



**మోమిన్ పేట మే 3( జనం సాక్షి) :** మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య కుమారుని వివాహ శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం మొ రంగపల్లి గ్రామంలో ఆయన నివాసంలో కలిసి శివ కుమార్ యాదవ్ శివాని శ్రావణి దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నవాబుపేట నరోత్తం రెడ్డి మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య దంపతులు తదితరులు పాల్గొన్నారు

### ఎలిమినేడు గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు ఘన సన్మానం



**ఇబ్రహీంపట్నం,మార్చి 3 (జనం సాక్షి) :** ఎలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటుకున్నారు పాఠశాలలో మొత్తం 20 మంది విద్యార్థులకు గాను 19 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గజ్జెల అక్షిత 9.5 జిపిఎ, దీప్తి 9.3, టాపర్లుగా నిలిచారు పాఠశాల 95% ఉత్తీర్ణత సాధించి మండలంలో రెండవ స్థానం కైవసం చేసుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుఅరుణ,వెంకటయ్య, బాలశౌరి,బీరప్ప, గ్రామ పెద్దలు బజారు బిక్షపతి, బుట్టి గణేష్, పిట్టల రమేష్తదితరులు పాల్గొన్నారు

### జాతీయస్థాయి ప్రేరణ పోటీలకు అర్హత సాధించిన భాను ప్రసాద్



**ఇబ్రహీంపట్నం, మార్చ్ 3 (జనం సాక్షి) :**

ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నేరెళ్ల భాను ప్రసాద్ జిల్లాస్థాయి ప్రేరణ పోటీల్లో పాల్గొని జిల్లా తరపున సెలెక్ట్ అయిన ఇద్దరిలో ఒకడిగా జాతీయస్థాయి కార్యక్రమంలో పాల్గొనుటకు కాను గుజరాత్ వెళ్ళుటకు అర్హత సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉపాధ్యాయులు భాను ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు

# జన రంజకమైన పరిపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మోసపూరిత వాగ్దానాలు చేసిన బిజెపి,బీఆర్ఎస్ పార్టీలను ఓడిద్దాం
- దేశానికి మూడోసారి మోడీ ప్రధానమంత్రి అయితే ప్రజాస్వామ్యానికే ముప్పు
- నాగర్‌కర్నూల్ ఎంపిగా మల్లురవి,ని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం
- నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ అబ్జర్వర్ రమేష్ రెడ్డి,మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు



**కడ్తాల్/తలకొండపల్లి 03(జనంసాక్షి)**
భారత రాజ్యాంగాన్ని అనుసరించి ప్రజాస్వామ్య వ్యవస్థ విలువలు కలిగి ప్రజలందరికీ సంక్షేమం అభివృద్ధి జరగాలంటే పార్లమెంటు ఎన్నికలలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడాలని అందుకు అనుగుణంగా మే 13న జరగబోయే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి,ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ రమేష్ రెడ్డి,ప్రజా సంఘాల నాయకులు సుధాకర్,మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాము లులు పిలుపునిచ్చారు.తలకొండపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ రమేష్ రెడ్డి,రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి,ప్రజా సంఘాల నాయకులు జీ.సుధాకర్,లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అనేక సమస్యలతో ఎదుర్కొంటున్న భారతదేశానికి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఎంతో అవసరం ఉందన్నారు.రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే దిశగా ప్రతి ఒక్కరు సమిష్టిగా పోరాడాలని అదే స్ఫూర్తితో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి,ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు.నాడు కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ రాజ్యంలోనే భూస్వామ్య వ్యవస్థను రద్దుచేసి పేద వర్గాలకు భూములు పంచిన ఘనత కాంగ్రెస్‌దనీ కొనియాడారు.దేశంలో బ్యాంకులను జాతీయం చేసి అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక సమానత్వాన్ని అందించిందన్నారు.ఇందిరమ్మ రాజ్యంలోనే దేశవ్యాప్తంగా ఇండ్లు నిర్మాణం జరిగిందని వారు పేర్కొన్నారు.తదనంతరం మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు మాట్లాడుతూ దేశంలో10 సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం కుల మతాల మధ్యన చిచ్చుపెట్టి దేవుడి పేరుతో పరిపాలన సాగిస్తుందని అన్నారు.రాజ్యాంగాన్ని సైతం మార్చడానికి మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు.దేశానికి మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితే ప్రజాస్వామ్యానికే పెనుముప్పు వాటిల్లుతుందని అన్నారు.పార్లమెంట్ విధి విధానాలు తెలియని భరత్ ప్రసాద్‌ని గెలిపించుకొని అభివృద్ధి సాధించుకోలేమని వారు ప్రజలకు సూచించారు.అదేవిధంగా ఏనుగు ఎక్కి ప్రగతి భవన్ దోరల గడీలను బద్దలు కోడదాం దోర పాలనను గద్దె దించుదామన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీలో చేరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తూ స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఉద్యోగిగా తప్పా రాజకీయాలలో ప్రవీణ్ కుమార్,కు ప్రావీణ్యం లేదని ఆయన గెలిచిన ఎలాంటి అభివృద్ధి జరగదని తెలిపారు.బిజెపి ప్రభుత్వం అప్పులు అందరి మీద మోపి సంపద ముఖేష్ అంబానీ, ఆదానీలకు దోచిపెట్టారని అన్నారు.బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించ వలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలియజేశారు.మణిపూర్ బీహార్ ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ డబుల్ ఇంజన్ సర్కార్ ఉందని మళ్లీ తెలంగాణలో డబ్బులు ఇంజన్ సర్కార్ కావాలంటున్నారని అన్నారు.డబుల్ ఇంజన్ సర్కారులో ఉన్న మణిపూర్ మండుతున్న అగ్ని గోళంగా తయారైందని మత ఘర్షణలు కుల గర్షణలు జరిపి మణిపూర్, విధ్వంసానికి గురి చేస్తున్న బిజెపి,పై ద్వజమెత్తారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండడం వలన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు అంతరాయం కలిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో 6గ్యారంటీలతో 14 సీట్లు కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు,10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుంభకోణాలు,దోపిడీలు తప్ప ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు.నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలో కొంతమంది మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టి ఎలాగైనా ఎంపీ అభ్యర్థిగా గెలవాలని తాపత్రయ పడుతున్నారని ఇలాంటి చిల్లర చేష్టలు ప్రజలు గమని స్తున్నారని, ప్రజలు ఇలాంటి వారికి ఓటుతోనే తగిన సమాధానం చెప్పాలని ఈ ప్రాంతంలో రోడ్లు పాఠశాలలు ఆసుపత్రులు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి,ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డేవిడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ మిట్టు,ముస్లిం మైనారిటీ లీడర్ కాజు పాషా,మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు వస్పుల ప్రవీణ్,మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జోగు రమేష్,సీనియర్ నాయకులు డేవిడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రమేష్,అశ్వ యాదయ్య,గొడిగే వెంకటయ్య,పోతుగంటి గణేష్ పాల్గొన్నారు.



## ఘనంగా జన హృదయ నేత లొంక నర్సింలు జన్మదిన వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.**

తాండూరు మే 3(జనంసాక్షి) కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సింలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం తాండూరు పట్టణ సమీపంలో ని తన ప్యాక్టరిలో జన్మదిన వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేయించి జనహృదయనేత లొంక నర్సింలు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గజమాలతో ఘనంగా సన్మానించారు.ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భగవంతుని కృపతో మరెన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తన అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



**రాజేంద్రనగర్, మే3 ( జనం సాక్షి)**
కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే ననిమణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సీనియర్ నాయకులు ఎం. గోవర్ధన్ రెడ్డి, బుద్దోలు ముత్యాలు, సంఘం కిరణ్, సాయి రెడ్డిలతో కలిసి మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం 5 న్యాయ్ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ తో నిలిచిపోయిన 2 గ్యారెంటీలను ఎన్నికల అనంతరం అరులైన వారందరికీ పూర్తిగా అందించేబాధ్యత మాదని ప్రజలకు హామీ ఇచ్చారు. నిరంతర అభివృద్ధి కోసం ఈ దఫా లోక్సభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి, ఎంపీ రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తమ పలితాలు అభినందనీయం..

మొయినాబాద్,మే 03(జనం సాక్షి):అచైతన్య విద్యార్థుల పది పలితాలు 100 శాతం రావడం అభినంద నీయమని మైయినాబాద్ శ్రీచైతన్య విజఎం వెంకటే పేర్నొన్నారు.మండల పరిదిలోని ఈ మొయినాబాద్ లో గల శ్రీ చైతన్య పాఠశాల ఆయన పదిలో పాస్ అయిన విద్యార్థులలో 10/10 జి.పి.ఎ పొందిన సంజనను, 9 జి.పి.ఎ పొందిన 6మంది విద్యార్థుల తో పాటు. పాపైన వారందరి అభినందించారు వెంకట్ మాట్లాడుతు 2023-2024 ఈ విద్య సంవత్సరంలో శ్రీ చైతన్య మండలంలోనే ప్రభంజనంతో సత్తా చాటిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ స్వామి, (ప్రిన్సిపాల్) బాలరాజు పాల్గోన్నారు .

## ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మహేశ్వరం, మే (జనం సాక్షి)** : మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 37వ డివిజన్ 46వ డివిజన్ ఇంటింటి ప్రచారంలో భాగంగా మీర్పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్ ఆధ్వర్యంలో బీసీ ఫెడరేషన్ కులాల మహేశ్వరం కాంసెస్సీ ఇన్చార్జి వజ్రూ జూ రవీంద్ర చారి పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణాచారి మల్లారెడ్డి గండికోట అంజయ్య దాసరి కిరణ్ ఎర్రవల్లి అరుణ ప్రభాకర్ సత్యనారాయణ గౌడ్ పంజాల పాండు పరమేష్ కీర్తి పాల్గొన్నారు.





## రిజర్వేషన్ల రద్దుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎల్.బి నగర్ లో కాగడాల ప్రదర్శన

ఎల్ బి నగర్ మే 3(జనంసాక్షి ) ఎల్.బి నగర్ చౌరస్తా లోని అంబేడ్కర్ విగ్రహం దగ్గర మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో కాగాడల ప్రదర్శన జరిగింది. రిజర్వేషన్ లు రద్దు చేయాలన్న బీజేపీ కుట్రలను ఎండగడుతూ భారీ కాగాడాలప్రదర్శ జరిగింది.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తు బీజేపీ నీ అధికారం లోనికి వస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయని హెచ్చరించారు. రాహులుగాంధీ ప్రధాని అవుతే రిజర్వేషన్ లు రద్దు కావని ఇంకా పెంచు తారని వారు పేరుకొన్నారు. బీజేపీ ఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతం లను కుట్రలను యాందాకట్టాలి అన్నారు ఎల్బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి రామ్మోహనగౌడ్ దర్పల్లి రాజశేకర్ రెడ్డి చెర్మెన్ రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌లో విద్యార్థి ఆత్మహత్య

**మలక్‌పేట, మే 3:** అనుమానాస్పద స్థితిలో ఓ విద్యార్థి హాస్టల్ గదిలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మలక్‌పేట పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు, హాస్టల్ విద్యార్థుల కథనం ప్రకారం.. వరంగల్ జిల్లాకు చెందిన యాకయ్య(19) సీతాఫల్‌మండిలోని ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ.. మలక్‌పేట ఏబీ కాలనీలోని సైదాబాద్ ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్నాడు. శుక్రవారం కళాశాలకు వెళ్లి వచ్చిన యాకయ్య సాయంత్రం 6 గంటల సమయంలో వసతి గృహంలో ఖాళీగా ఉన్న చిన్న గదిలోకి వెళ్లి ఫోన్‌లో చాటింగ్ చేయడం చూసిన తోటి విద్యార్థులు పెద్దగా పట్టించుకోలేదు. కొద్ది సేపటి తర్వాత గదిలో పెట్టిన చార్జర్‌ను తీసుకునేందుకు మరో విద్యార్థి వెళ్లగా.. తలుపులు మూసి గడియ పెట్టి ఉంది. తలుపును తట్టగా లోపలి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. బలవంతంగా తలుపులు తీసి చూడగా.. యాకయ్య టవల్‌తో సీలింగ్‌కు వేలాడుతూ కనిపించాడు.

# మణికొండ సాక్షిగా కొండని ఎన్నికల్లో బండకి కొట్టుడే...

వికారాబాద్/హైదరాబాద్ (జనంసాక్షి) : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్ర నగర్ అసెంబ్లీ స్థానిక ఇన్చార్జి కస్తూరి నరేందర్, జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో మణికొండలో ఏర్పాటు చేసిన రోడ్ షో కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ రంజిత్‌రెడ్డి తరపున ఆమె సతీమణి ప్రచారం చేపట్టారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వివరించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా ఇంటింట ప్రచారం చేస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు స్పష్టం చేశారు. బిజెపి పార్టీకి ఓటు వేస్తే రాజ్యాంగాన్ని, బీసీ, ఎస్సి, మైనారిటీ రిజర్వేషన్ రద్దు చేసే కుట్ర చేస్తుందన్నారు. మహిళల సంక్షేమం కోసం రాబోయే రోజులలో కాంగ్రెస్ పెద్ద పార్టీ పీట వేస్తుందని, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేసి ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వికారాబాద్ పట్టణ కేంద్రంలోని శ్రీరాంనగర్‌లో గడప గడప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం సీతారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే పేదలకు ఆరు గ్యారంటీ వస్తాయని, హస్తం గుర్తుకే ఓటేయాలని ఓటర్లకి విజ్ఞప్తి చేశారు.





# కెఎల్‌హెచ్ బాచుపల్లిలో ఇన్నోవేషన్ సృజనాత్మకతను పెంపొందించిన వివెంటియా

హైదరాబాద్, 03 మే (జనంసాక్షి) : కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ కి చెందిన కెఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్ తమ తొలి VIWENTIAA 2024ని ఇటీవలే నిర్వహించింది. ఈ వార్షిక టెక్నో-సాంస్కృతిక మహోత్సవం, అద్భుతమైన విజయంతో, విద్యార్థులలో ఆవిష్కరణ సృజనాత్మకత శక్తివంతమైన సంస్కృతిని వెలుగులోకి తీసుకువచ్చింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం లో వివిధ కళాశాలల నుండి 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారు సాంకేతిక వర్క్‌షాప్‌లు, హ్యాకథాన్‌లు మరియు కోడింగ్ బ్యాటిల్స్ వరకు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. కెఎల్‌హెచ్ బాచుపల్లి ఫెస్ట్ సాంకేతికతను మించిపోయింది. వినోదం మరియు ఉత్సాహంతో హాజరైన వారిని ఆకర్షించే



సాంకేతికేతర కార్యక్రమాలతో ఆహ్లాదకరమైన సమ్మేళనాన్ని అందించింది. ఈ ఉత్సవంలో గ్లామ్ కోడ్ కోచర్, బాట్స్ బాటిల్, హాక్-ఎ-థాన్, ఐడియాస్ స్పార్క్, పిసిబి డిజైన్ వర్క్‌షాప్ మరియు మరిన్ని వంటి టెక్‌కార్నర్ ఈవెంట్‌లు జరిగాయి. అదనంగా, ఈ -గేమింగ్, GAMEconQUEST స్మాష్ కార్ట్‌లు, GAMEconQUEST తంబోలా మొదలైన నాన్-టెక్నోహబ్ ఈవెంట్‌లు ఈ వేడుకలలో ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉండేలా చూసాయి.

# బీజేపీ గెలిస్తే బాధలు ఫ్రీ..!

**కేంద్రంలో మొదటిసారి 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు సగటు మానవుడికి బాధలు ఓ మోస్తరుగా ఉండేవి. ఆ తర్వాత 2019లో రెండోసారి మోడీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వచ్చినప్పుడు జనం బాధలు మరింత రెట్టింపయ్యాయి. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి వస్తే ఇక దేశం ఏమవుతుందో?**

కేంద్రంలో రెండు దఫాలు, పదేండ్లుగా అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ, ఎన్డీఏ సర్కార్ తమ ఎన్నికల వాగ్దానాలు అనేకం విస్మరించింది. 2014 ఎన్నికల్లో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మోడీ 30 లక్షల కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థలలోని ఖాళీ పోస్టులను కూడా భర్తీ చేయలేదు. నిరుద్యోగం 10.32శాతానికి పెరిగింది. 'మాకు అధికారం ఇస్తే 100 రోజుల్లో స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొచ్చి ఒక్కొక్కరి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని' చేసిన వాగ్దానం బుట్టదాఖలైంది. స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన విధంగా వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర కల్పిస్తామని 2014 ఎన్నికలలో మోడీ వాగ్దానం చేశారు. అందుకు భిన్నంగా మూడు రైతు వ్యతిరేక నల్లచట్టాలు తీసుకొచ్చారు. రైతాంగ ఉద్యమానికి తలొగ్గి, రైతులకు క్షమాపణ చెప్పి ఆ చట్టాలను వెనక్కి తీసుకున్నారు. రైతు ఉద్యమం కోరిన "పంటలకు కనీస మద్దతు ధర"కు చట్టబద్ధత నేటికి కల్పించలేదు. రైతు కిసాన్ సమ్మాన్ నిధి నూతన రిజిస్ట్రేషన్స్ గత నాలుగేండ్లుగా చేయడం లేదు. రైతుల ఆదాయం డబుల్ చేస్తామన్న వాగ్దానం నెరవేర్చలేదు. ద్రవ్యోల్బణం అదుపు చేస్తామని ఇచ్చిన హామీ నెరవేరలేదు. కూరగాయలు, పప్పులు, నూనెల ధరలు రెట్టింపయ్యాయి. ప్రపంచ ఆకలి సూచీలో 125 దేశాల్లో భారత్‌ను 111వ స్థానానికి దిగజార్చారు. 52శాతం వివాహిత స్త్రీలు, 72 శాతం శిశువులు రక్తహీనతతో బాధపడుతున్నారు. మోడీ రెండు టర్ముల పాలన రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగపరచడమే కాదు, భారతదేశ అభివృద్ధి పునాదులను దెబ్బతీసింది. పేదలను అతి పేదలుగా మార్చింది. ఇందుకు వరల్డ్‌నీ క్వాలిటీ ల్యాబ్ ఇచ్చిన డేటానే చక్కటి ఉదాహరణ. మరోవైపు దేశాన్ని అప్పుల్లో ముంచారు. కేంద్ర ప్రభుత్వ అప్పులు 2014 సం.లో రూ.54 లక్షల 90 వేల కోట్లు కాగా మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 మార్చి నాటికి అప్పులు రూ.ఒక కోటి 56 లక్షల 60 వేల కోట్లకు చేరాయి.



రాజ్యాంగ సంస్థలైన సిబిఐ, ఇడి, ఐటి వంటి సంస్థలను తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం బీజేపీ వినియోగించుకుంటున్నది. విపక్ష పార్టీల్లో ఉంటే అవినీతిపరులు బీజేపీలో చేరితే సచ్చీలురు. అవినీతికి పాల్పడినవారు విజయ్ మాల్యా, నీరవ్ మోడీ లాగా 'ఖండంతరాలు దాటవలసిన అవసరం లేదు. కండువా మార్చు కుంటే సరిపోతుంది' అనే నానుడి మోడీ స్థిరపరిచారు. సుప్రీంకోర్టు తీర్పుతో ఎలక్టోరల్ బాండ్లు బహిరంగ పరచడంతో కార్పొరేట్ మతతత్వ బంధం బయటపడింది. బడా కార్పొరేట్ సంస్థల నుండి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బీజేపీ పొందిన డబ్బులు రూ.8251.80 కోట్లు. నగదు, చెక్కుల రూపంలో ఇంకా ఎన్ని వేల కోట్లు రూపాయలను బడా కార్పొరేట్ సంస్థల నుండి పొందిందో తెలియదు. ఇదే కాదు అనేక వైఫల్యాలు మోడీ ప్రభుత్వం మూట కట్టుకుంది. 2014 ఎన్నికల ముందు రూ.410 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర మొన్నటి వరకు రూ.1150కి, ఎన్నికల నేపథ్యంలో కాస్త దిగొచ్చి నేడు రూ.875కు చేరింది. పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం 2014 సం.లో రూ. ఒక లక్ష 72 వేల 65 కోట్ల ఆదాయాన్ని పొందగా 2021-22 ఆర్థిక సం.నాటికి రూ. 4 లక్షల 92 వేల 33 కోట్లకు తన ఆదాయాన్ని పెంచుకున్నది. ఈ పదేండ్ల కాలంలో పెట్రోలియం ఉత్పత్తుల నుండి రూ.31 లక్షల 55 వేల 495 కోట్ల ఆదాయాన్ని కేంద్ర ప్రభుత్వం పొందింది. మరోవైపు కార్పొరేట్ టాక్స్ సుమారు 10శాతం తగ్గించి బడా పెట్టుబడుదారులకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు కల్పించింది. పేదలను దోచి పెద్దలకు పెట్టడమంటే ఇదే. పది కోట్లమంది రైతులకు రెండు లక్షల కోట్ల రుణమాఫీ చేయడానికి మాత్రం మోడీకి చేతులు రావడం లేదు. మోడీ అధికారంలో చేపట్టే నాటికి 2014 ఏప్రిల్ మాసంలో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ పీపా ధర 101.5 డాలర్లు ఉన్నది. అప్పుడు లీటర్ డీజిల్ ధర రూ.49.63, లీటర్ పెట్రోల్ ధర రూ.63.09 ఉండగా నేడు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ పీపా ధర 84.97 డాలర్లే ఉన్నప్పటికీ లీటర్ డీజిల్ ధర రూ.99, లీటర్ పెట్రోల్ ధర రూ.107 ఉన్నాయి. విద్యుత్ వినియోగంలో ప్రి-పెయిడ్ మీటర్లు, స్మార్ట్ మీటర్లు, వ్యవసాయానికి మీటర్లు పెట్టడానికి, పీక్ సమయంలో అధిక చార్జీలు విధించాలని, అదేవిధంగా సబ్‌స్టేషన్ల వారిగా, లైన్ల వారీగా డిస్ట్రిబ్యూషన్ ను కాంట్రాక్టులు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమయింది. ఈ సంస్కరణలు గనుక అమలయితే యూనిట్ విద్యుత్ ధర రూ.20 నుండి 50 వరకు ఉంటుంది. ఆస్ట్రేలియా, ఇండోనేషియాలో ఆదాని కంపెనీల బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైంది. భారతదేశంలో థర్మల్ పవర్‌ప్లాంట్‌లు తాము వినియోగించే బొగ్గులో ఆరు శాతం విదేశీ బొగ్గు దిగుమతి చేసుకోవాలని కేంద్రం ఆదేశించింది. స్వదేశీ బొగ్గు సగటున టన్నుకు రూ.2663కు సరఫరా చేస్తుండగా దిగుమతి చేసుకుంటున్న బొగ్గు ధర టన్నుకు రూ.19,325గా ఉన్నది. దేశంలో 500 సంవత్సరాలకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నప్పటికీ, డిమాండ్‌కు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి చేయడానికి కోలిండియా సంస్థలకు, సింగరేణికి అనుమతులు ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేసింది. బొగ్గు బ్లాక్‌లను వేలం వేస్తున్నారు. ఇదే కాదు%ూ%రైల్వేరంగంలో మోడీ ప్రభుత్వం మానిటైజేషన్‌కు పూనుకున్నది. రైల్వే యంత్రాలు, పరికరాలు ఉత్పత్తి చేసే 8 ఫ్యాక్టరీలను, 50 శాతం స్టేషన్లని, 68 వేల కిలోమీటర్ల ట్రాక్‌ను, 500 ప్రయాణికుల రైళ్లను, 300 గూడ్స్ షెడ్లను మోనిటైజేషన్ పేరుతో 35 నుండి 99 ఏండ్ల దేశ, విదేశీ సంస్థలకు నామమాత్రపు ధరతో లీజుకివ్వడానికి ప్రయత్నిస్తున్నది. ప్రయాణికుల టిక్కెట్టు చార్జీలు, సరుకు రవాణా చార్జీలను వారి ఇష్టం వచ్చినట్లు నిర్ణయించుకోవచ్చు. రైల్వే సొమ్మేమో భారతీయులది, సోకు కార్పొరేట్ల దన్నమాట. ఎయిరిండియాను టాటాలకు కారు చౌకగా ఇచ్చింది. పోర్టులను, ఎయిర్‌పోర్టులను ఆదానీకి అప్పగిస్తున్నది. ఎఫ్‌సిఐ, సిడబ్ల్యుసి గోదాములను, జాతీయ రహదారులను, ట్రాన్స్‌కో లైన్లను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు లీజుకు ఇవ్వనున్నది.

ఇక తెలంగాణ విషయానికొస్తే... కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధుల్లో తీవ్ర అన్యాయం జరుగుతున్నది. అభివృద్ధి, పథకాలు, ప్రాజెక్టుల మంజూరు సహా అన్ని అంశాల్లోనూ తెలంగాణపై మోడీ సర్కార్ ఆది నుంచి వివక్ష చూపుతున్నది. రాష్ట్ర విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని అది అమలు చేయలేదు. రాష్ట్ర యువతకు ఉద్యోగాలిచ్చే ఐటీఐఆర్, బయ్యారం ఉక్కు కర్మాగారంలాంటి ప్రాజెక్టులకు ఇప్పటి వరకూ దిక్కే లేదు. హైదరాబాద్‌లో మిల్లెట్ రీసెర్చి సెంటర్ ఏర్పాటు, ములుగులో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుపై మాటిచ్చి పదేండ్లయినా ఇప్పటి వరకూ అతీగతీ లేదు. ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మోడీ సర్కార్ గుజరాత్‌కు తరలించుకుపోయింది. రైల్వే శాఖకు అత్యధిక ఆదాయాన్ని అందిస్తున్న జోన్లలో దక్షిణ మధ్య రైల్వే ఒకటి. సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్నఈ జోన్‌కు బడ్జెట్ కేటాయింపుల్లో అసలు ప్రాధాన్యతే లేకుండా పోయింది. రాష్ట్రంలో ఈ పదేండ్లలో ఒక్కటంటే ఒక్క జాతీయ పరిశ్రమను స్థాపించలేదు. నిజామాబాద్ పసుపు బోర్డు కలగానే మిగిలిపోయింది. వరదల సమయంలో ప్రధాని మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌కు నిధుల వరద పారించిన కేంద్రం... అకాల వర్షాలతో అతలాకుతలమైన హైదరాబాద్‌కు నయా పైసా ఇవ్వలేదు. హైదరాబాద్‌లో నిర్మించతలపెట్టిన అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం (ఆర్బిట్రేషన్ సెంటర్) ఏర్పాటుకు పైసా ఇవ్వలేదు. బల్క్ డ్రగ్ పార్క్ పథకానికి ఎన్నో అనుకూలతలున్నప్పటికీ తెలంగాణకు ఇవ్వకుండా కేంద్రం వెన్నుపోటు పొడిచింది. భారీ గా లాభాలు గడిస్తున్న సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా ఆ సంస్థను ప్రయివేటీకరించేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నది. ఈ నేపథ్యంలో అసలు బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే... దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజలు సుఖంగా జీవించగలుగుతారా..? వారి దైనిందిన సమస్యలు పరిష్కారమవుతాయా..? ఈ దేశం అభివృద్ధి చెందుతుందా..? అంటే ఎట్టి పరిస్థితుల్లోనూ కాదు. అందుకే బీజేపీ వస్తే బాధలు ఫ్రీ. అదే మోడీ గారిచ్చే అసలు సిసలు గ్యారెంటీ.



సాగర్ కెవి
పొలిటికల్ అనలిస్టు

# మద్దతిస్తాం.. మధును గెలిపించుకుంటాం..

**• మధుని కలిసిన వివిధ సంఘాలు, అభిమానులు • అన్నివర్గాల నుంచి పెరుగుతున్న మద్దతు..**



**పటాన్‌చెరు, మే 4 (జనంసాక్షి)**

పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజుకికి అండగా నిలబడి, గెలిపించుకుంటామని వివిధ సంఘాలు, అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం చిట్కుల్‌లోని ఎంపీ అభ్యర్థి క్యాంప్ ఆఫీసుకు విచ్చేసిన ఆయా సంఘాల ప్రతినిధులు, అభిమానులు నీలం మధును మర్యాదపూర్వకంగా కలిసి తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. అనంతరం నీలం మధును శాలువాలతో ఘనంగా సత్కరించారు. గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ, గిరిజన సంఘాల జేఏసీ రవి, నాయకులు, పాశ మైలారం కు చెందిన కురుమ సంఘం మోటే వీరేశం, పాపన్నపేట మండలం అన్నారంకు చెందిన గ్రామ అధ్యక్షులు ప్రసాద్, చిలిపి చెడ్ల మండలం గీతాపుర బాబు సింగ్, శ్యామల తండా ప్రేమ్ కుమార్, తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎర్రగడ్డ ప్రతినిధులు ఎల్లోరా శివయ్య, రుద్రారం శంకర్, సామిల్, చిట్కుల్ సనా వెంచర్ శంకర్ తదితరులు నీలం మధును కలిశారు. ఈ సందర్భంగా వారు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు.

**పంచముఖ శ్రీచక్ర ఆలయంలో పూజలు**



సంగారెడ్డి ఫసల్ వాది పంచముఖ శ్రీచక్ర ఆలయం(మఠం) సంకీర్తన కార్యక్రమాలకు మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు హాజరయ్యారు. ఆలయం స్థాపించి 8వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు, సంగారెడ్డి డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డితో కలిసి వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం ఘనంగా సత్కరించారు.



**ముస్లిం మైనార్టీలతో నీలం భేటీ**

మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు సంగారెడ్డి పట్టణం నల్సాబ్ గడ్డలో ముస్లిం మైనారిటీలను కలిశారు. మైనార్టీ నాయకులు షఫీ హఫీజ్, అజ్జు భాయ్, మోజీబ్, కుతుబ్‌లతో కలిసి టీ తాగారు. నల్సాబ్ గడ్డతోపాటు పట్టణ కేంద్రంలో ఎన్నికలకు సంబంధించి వారితో ముచ్చటించారు. కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులతో ప్రచారం నిర్వహించారు. మైనారిటీలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తనను ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధితోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బబ్బు, ఫయాజ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని మస్జిద్‌ను ఎంపీ అభ్యర్థి నీలం మధు సందర్శించారు. ఎంపీ అభ్యర్థితో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. అనంతరం దర్గాలో ప్రార్థనలు చేసి చాదర్ ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

## మాళవిక్కరా సురేష్‌ను కలిసిన నీలం

ఏఐసీసీ మెదక్ పార్లమెంట్ ఎలక్షన్ అబ్జర్వర్ మాలవిక్కరా సురేష్‌ని నీలం మధు ముదిరాజ్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను నీలం మధు సత్కరించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఏఐసీసీ మెదక్ పార్లమెంట్ ఎలక్షన్ అబ్జర్వర్ కొనసాగుతున్న మాళవిక్కరా సురేష్ ఏడుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు.



# సీఎం రేవంత్ రెడ్డిపై కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఫైర్



**హైదరాబాద్, 3 మే (జనంసాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ ప్రచార సభలలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ గారి పైన తప్పుడు ఆరోపణ చేస్తున్నారని, సంస్కారం లేని భాషను ఉపయోగిస్తున్నారని బిజెపి సీనియర్ నేత, ఆ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాదులోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయన రేవంత్ రెడ్డి భాష తెలంగాణ గౌరవాన్ని తగ్గిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గత పది ఇళ్లలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రాష్ట్రానికి కోట్లాది రూపాయలను వివిధ సంక్షేమ పథకాల రూపంలో అందించిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి వివరించారు.

**వ్యక్తిగత విమర్శలు వద్దు..**

సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పైన, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి తన పైన వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హితవు పలికారు. రంజిత్ రెడ్డి తన పైన, తన ప్రధాన అనుచర్లపైన గతంలో తప్పుడు కేసులు పెట్టించాడని ఆరోపించారు. ఆయనకు దమ్ముంటే భార్య, తల్లిపై విమర్శలు మాని ప్రజా సమస్యలపై స్పందించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. గత ఐదేళ్లలో రంజిత్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గం ఇలాంటి ఉపయోగకరమైన పనులు చేయలేదని అన్నారు. ఈసారి ఎన్నికల్లో ఓటమి ఖాయం అని తెలిసే తన మెజార్టీని తగ్గించేందుకు తన పేరుతోనే ఉన్న కొంత మందితో నామినేషన్లు వేపిచ్చి ప్రజలను అయోమయానికి గురిచేసి ఎందుకు ప్రయత్నిస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

# ప్రపంచంలో దేశాన్ని అగ్ర భాగాన నిలపడమే మోదీ లక్ష్యం : కొండా

**హైదరాబాద్, 3 మే (జనంసాక్షి) :** 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్ర భాగన నిలపడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్ లోని లక్ష్మీనగర్ పార్క్ లో మార్నింగ్ వాకర్స్ ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశాభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ మాత్రమేనన్నారు. దేశాన్ని ఆర్థిక పథంలో నడుపుతున్న మోదీని మరోసారి ప్రధానిని చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు.



తొలిసారి ఓటుహక్కును వినియోగించుకోబోతున్న యువతీ, యువకులు తమ అమూల్యమైన ఓటును దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న నరేంద్ర మోదీకి మాత్రమే వేయాలని కోరారు.

**రంజిత్ రెడ్డి కుట్రలు ఎదుర్కొంటా..**

తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుట్రలు మొదలుపెట్టారని ఆరోపించారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరు గల నలుగురు అభ్యర్థులను నిలబెట్టి ప్రజలను అయోమయానికి గురి చేసే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. రంజిత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా తన విజయాన్ని అడ్డుకోలేరని కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. మార్నింగ్ వాక్ లో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్లాటినం ఆభరణాలతో 'అక్షయ తృతీయ' జరుపుకోండి

**హైదరాబాద్, మే 3 (జనంసాక్షి) :** హిందూ సంస్కృతిలో అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ 'అక్షయ తృతీయ'.. ఈ పవిత్రమైన రోజున బంగారాన్ని కొని తేవడాన్ని అదృష్టంగా భావిస్తారు. అందుకే అక్షయ తృతీయ వచ్చిందంటే బంగారం దుకాణాలు కళకళలాడుతూ ఉంటాయి. ఈ సంవత్సరం ఈ పండుగ మే 10, 2024న పడింది. ప్లాటినం ఆభరణాలతో 'అక్షయ తృతీయ' ను జరుపుకోవడం అంటే అదృష్టాన్ని తెచ్చుకోవడమే. ప్లాటినం ఆభరణాలు 95 శాతం స్వచ్ఛతతో ఈ సందర్భం తాలూకా స్ఫూర్తిని సంపూర్ణంగా ప్రతిబింబిస్తాయి. అరుదైన, స్వచ్ఛమైన లోహాలలో ఇది ఒకటి. ప్లాటినం సహజంగా తెల్లగా ఉంటుంది. శుభ కార్యాలకు తగిన ఎంపికగా భావిస్తారు. స్వచ్ఛత కారణంగా ప్లాటినం ఆభరణాలను ప్రత్యేకంగా ఇష్టపడతారు. ప్లాటినం ఆభరణాలతో అక్షయ తృతీయను స్మరించుకోవాలని చూస్తున్న వినియోగదారులకు విభిన్న శ్రేణి ఆభరణాలు కలవు.



## చేవెళ్ల నియోజకవర్గంలో బీజేపీలోకి భారీ చేరికలు

**హైదరాబాద్, 3 మే (జనంసాక్షి) :** సార్వత్రిక ఎన్నికల వేళ చేవెళ్ల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జోరు కొనసాగుతోంది. ప్రతీ రోజూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరుతున్నారు. తాజాగా చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్ పల్లి, ఘల్పూరం గ్రామాలకు చెందిన వంద మంది భారతీయ జనతా పార్టీలో చేరారు. ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, దయాకర్ రెడ్డిల నాయకత్వంలో పార్టీలో చేరిన వీరికి బీజేపీ చెవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాషాయ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్ర భాగన నిలపడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. దేశాభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ మాత్రమేనన్నారు. తొలిసారి ఓటుహక్కును వినియోగించుకోబోతున్న యువతీ, యువకులు తమ అమూల్యమైన ఓటును దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న నరేంద్ర మోదీకి మాత్రమే వేయాలని కోరారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఈ సారి భారతీయ జనతా పార్టీ జెండా ఎగురబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్నారు. గతంలో ఆయన బీఆర్ఎస్‌లో ఉండి కాంగ్రెస్ కార్యకర్తలను వేధించారని ఇప్పుడు వారంతా రంజిత్ రెడ్డికి వ్యతిరేకంగా తిరగబడుతున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.

